# 3

## విజయవంతమైన మీ వివాహానికి ...

# ఆత్మీయ పునాదిపై మీ వివాహమును నిర్మించుకొనుడి

"దేవునిపై పునాది" అనే శీర్షికతో శనివారపు ప్రచురణలో టెక్సాస్‌లో వున్న ఒక కంపెనీ బిల్డింగ్ గురించి *అభిలేన్ రిపోర్ట్ న్యూస్* ఒక కథను ప్రచురించింది. ఆ కంపెనీ నిర్మించుచున్న ప్రతి భవనపు పునాదిపై బైబిలును మరియు ఆ ఇంటిపై ఆ ఇంటికి సరిపోవునట్టి వాక్యభాగమును వ్రాసేవారు. "ప్రతి విషయములో దేవునిని మహిమపరచి ఘనపరచుటను" ఉద్దేశించి అలా చేశారని ఒక నిర్మాణికుడు వివరించాడు. మా గృహములో మరియు మా ఇంటిలో లేఖనముల వలన సమాధానము మరియు క్రమమును కనుగొన్నాము గనుక [ఈ ఇల్లును కొనుగోలు చేయువారు] ఈ కుటుంబములు కూడా మా వలె వుండాలని అలా చేశాము.[1]

వారు సరియైన ఆలోచననే కలిగియున్నారు. దేవుడే వివాహమునకు సృష్టికర్త మరియు మన వివాహములను నడిపించగల అధికారము కలవాడును ఆయన ఒక్కడే కాబట్టి మన వివాహానికైన పునాదిని దేవుడే అందించాలని చెప్పుట యోగ్యమైనదిగా కనబడుచున్నది. మీరు వివాహము చేసుకొన్నప్పుడు, మీ వివాహము ఆత్మీయ పునాదిపై నిర్మించబడవలసినదైయున్నది.

### ఆత్మీయ పునాది యొక్క అవశ్యకత

ఒక వివాహము మరేయితర పునాదిపై అయినా నిర్మించబడియుండవచ్చు. కొంతమంది తమ వివాహాన్ని భూసంబంధముగా వారు సాధించిన విజయాలపై నిర్మిస్తారు. వారు జీవితంలో పురోగతిని సాధించటానికి వివాహము చేసుకుంటారు. ఇతరులు తమ గృహాన్ని కుటుంబ సంబంధమైన సాంప్రదాయమనే పునాదిపై నిర్మిస్తారు. వారి యొక్క వంశాన్ని కొనసాగించుటయే లేక కుటుంబ వ్యవహారాన్ని కొనసాగించుట వివాహములో వారి యొక్క పనిగా వారు నమ్ముచున్నారు. తమ యొక్క లైంగిక వాంఛలను తీర్చుకొనుటయే వారి ఏకైక ఆలోచన. తరువాత వారి యొక్క లైంగిక వాంఛలు తీరగానే వారికి విసుగుపుట్టినప్పుడు వారు ఆ వివాహమును విడిచిపెట్టి తమ లైంగిక వాంఛలను తీర్చుకొనుటకు వేరొకచోటకు వెళ్ళెదరు.

వివాహమునకైన మంచి పునాది ఆత్మీయ పునాది. అటువంటి పునాది ప్రతికూల సమయాలను, జీవితము యొక్క ఎదురు దెబ్బను కలిగియుండుట వలన వచ్చు నిరుత్సాహకరమైన వాటిని ఎదుర్కొనగలదు ఒక ఆత్మీయ పునాది ఇద్దరు అసంపూర్ణ ప్రజలు తమ అపరాధములను బట్టి ఒకరి నొకరు క్షమించుకొనుచూ తమ యొక్క లోపములను ఎత్తి చూపించుటకు బదులు, వారు సంతోషముగా కలిసి జీవించునట్లుగా చేయును.

## ఆత్మీయ పునాదికి గల ఆవశ్యకతలు

ఎలా నీవు నీ వివాహాన్ని ఆత్మీయ పునాదిపై నిర్మించుకొనగలవు? మా ఇంటి యొక్క పునాదిలో బైబిల్‌ను ఉంచుటవలన మీరు ఈ లక్ష్యాన్ని సాధించలేరు. వాక్యానుసారమైన బోధ, మరియు దైవిక ఆలోచన ఎల్లప్పుడు మిమ్ములను మరియు మీ భాగస్వామిని చుట్టుకొనియుండవలెను.

### క్రీస్తునందు ఏకమైయుండుడి

దీనిని మీతో ప్రారంభించుటకు మీరు క్రీస్తునందు ఏకమైయుండవలసినవారై యున్నారు. ఒక కుటుంబము ఆత్మీయంగా మరియు మతపరంగా విభజింపబడినట్లయితే – ఉదాహరణకు – ఒక వివాహపు జంటలో స్త్రీ పురుషులు వేరు వేరు సంఘాలలో ఆరాధిస్తున్నట్లయితే – దానివలన సమస్య తలెత్తవచ్చు.

*వేరు వేరు మతాల వారు పెండ్లి చేసుకొనుటవలన వచ్చే ప్రతికూల పర్యవసానములు.* మతపరంగా విభజించబడిన గృహమునుండి వచ్చు సమస్యలేమిటి? మొదటిగా, భార్య భర్తలు వారివారి విభిన్న మతాలను బట్టి వారి జీవితకాలములో వారు ఒకరితో ఒకరికి సంబంధము లేకుండా వేరువేరుగా సమయాన్ని గడుపుతారు. ఉదాహరణకు, భార్య క్రైస్తవురాలైయుండి ఆరాధనకు వెళ్తూ నమ్మకంగా ఉందనుకోండి; ఆమె భర్త క్రైస్తవుడు కాకుండా ఆరాధనకు దూరముగా ఉండినట్లయితే అప్పుడు వారు ఆత్మీయముగా ఒకే బాటపై ఉందురు. మత విభేదాలనేవి మరి అనేకమైన ఇతర విభేదాలను కూడా కలిగియున్నాయి. ఉదాహరణకు, మత విభేదమనేది విలువలో భేదాన్ని మరియు నైతిక ప్రమాణాలలో భేదాలను కల్పించవచ్చు.

దీనికి అధనముగా, తల్లిదండ్రుల మత భేదాలు కుటుంబములోని పిల్లలకు సమస్యలను తెచ్చిపెడతాయి. తల్లిదండ్రులు మత పరంగా ఒకరికొకరు విభేదించినట్టయితే అప్పుడు ఆ పిల్లల పరిస్థితి ఏమవును? వారి తల్లిదండ్రులు వెళ్ళుచున్న వేరు వేరు సంఘాలకు వెళ్ళుటకు తమ యొక్క సమయాన్ని విభజించుకుంటారు. వారు ఒకదానికంటే మరొకదానిని మేలైనదిగా ఎంచుకొనవచ్చు.[2] దీనిలో ఏది జరిగినను వాటివలన నష్టము కలదు. పిల్లలు నిజంగా కలవరపాటుకు గురై వారెలా ఆరాధించాలో నిర్ణయించుకొనుటకు చేస్తున్న ప్రయత్నములలో వారు రెండుగా చీల్చబడెదరు. చివరికి వారు విసుగచెంది అసలు ఏ సంఘానికి చెందిన వారుగా ఉండకూడదని నిర్ణయించుకుంటారు.

*క్రీస్తునందు ఏకము చేయబడుట ఎట్లు.* సాధారణముగా, భార్యభర్తలు ఆత్మీయంగా ఒక్కటైయుండినట్లయితే అది ఎంతో మేలు. క్రైస్తవులు వేరొక విశ్వాసానికి చెందిన వారిని వివాహము చేసుకొనుటయనేది ఎల్లప్పుడును మంచి ఆలోచన కాదు. ఒక వేళ మీరు వేరొక విశ్వాసికి చెందిన వారిని పెండ్లి చేసుకొనట్లయితే మతపరంగా మీరు మీ కుటుంబాలను ఏకము చేయుటకైన మార్గమును కనుగొనవలెను. అది ఎలా? బైబిల్ అనగా దేవుని వాక్యమును చదువుకొనుచూ దానిని అనుసరించవలెను. నీవు క్రీస్తునందు తప్పక విశ్వసించవలెనని (యోహాను 8:24), మీరు పాప క్షమాపణ నిమిత్తము మారుమనస్సు పొందవలెనని (లూకా 13:3; అపొస్తలుల కార్యములు 17:30), క్రీస్తునందు మీరు విశ్వాసమును ఒప్పుకొనవలెనని (మత్తయి 10:32; రోమా10:9, 10), మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని బైబిల్ బోధించుచున్నది (అపొస్తలుల కార్యములు 2:38, మార్కు 16:16).

ఈ ఆజ్ఞలను అంగీకరించుము అప్పుడు నీవు రక్షించబడి సంఘమునకు చేర్చబడుదువు (అపొస్తలుల కార్యములు 2:47). క్రొత్త నిబంధన యేసు నిర్మించిన సంఘమును గూర్చి వర్ణించుచున్నది (మత్తయి 16:13-20; చూడు ఎఫెసీయులకు 5:23-25). ఆ సంఘములో చురుకైన సభ్యుడవు కమ్ము అప్పుడు నీవు దేవునిని సంతోషపెట్టెదవు, మీ పిల్లలను దీవించెదవు, మరియు మీ వివాహము విజయవంతమగుటకు సహకరించెదవు.

**క్రైస్తవునివలె జీవించు**

మీరు క్రీస్తులో ఏకమై మీ గృహమును ఆత్మీయ పునాదిపై నిర్మించుకొనుటకు నిర్ణయించుకొన్నట్లయితే, ఎలా దానిని చేయగలవు? అన్నిటికంటేపైగా, ఆత్మీయ ప్రజలుగా జీవించుట అనగా దేవుడు వారిని జీవించుమని కోరినట్లుగా జీవించుటకు వారి సామర్థ్యం కొలది ప్రయత్నించవలెను. "మేలైన ప్రపంచము నాతోనే ప్రారంభమగును" అనే పేరుగల కరపత్రము కొన్ని సంవత్సరాల క్రితం బాగా వాడుకలో ఉండేటిది. క్రైస్తవులైన భార్యభర్తలు "మేలైన గృహము నాతోనే ప్రారంభమగును" అనే తీర్మాణము చేసుకొనవలెను. క్రైస్తవ జీవితమును[3] జీవించుటకు క్రైస్తవులు వారివంతు వారు ప్రయత్నము చేయవలెను అప్పుడు వివాహమనేది విజయవంతమగును.

**కుటుంబము కొరకైన దేవుని ఏర్పాటును అంగీకరించండి**

కుటుంబము లేదా గృహము యొక్క ఏర్పాటును గూర్చి నీవు దేవుని మార్గ దర్శకత్వమును అనుసరించవలసినవాడవై యున్నావు. ఆయన సంకల్పమును పాటించుట అనేక సమస్యలను నిరోధించును.

*పురుషునికి శిరస్సు క్రీస్తు.* క్రీస్తు గృహానికి అధిపతియని భార్యభర్తలిరువురు గుర్తించవలసినవారై యున్నారు. పురుషుడు స్త్రీకి శిరస్సు కాని పురుషునికి శిరస్సు క్రీస్తని పౌలు అన్నాడు (1 కొరింథీయులకు 11:3). యిది క్రీస్తును గృహమునకు అధిపతిగా చేయుచున్నది.

*స్త్రీకి శిరస్సు పురుషుడు.* స్త్రీకి శిరస్సు పురుషుడని, స్త్రీ పురుషునికు లోబడియుండ వలసియున్నదని బైబిల్ బోధించుచున్నది (1 కొరింథీయులకు 11:3; ఎఫెసీయులకు 5:22-24, కొలొస్సయులకు 3:18; 1 పేతురు 3:1ఎ). నేడు అనేకులు దీనిని పాత పద్ధతియని మరియు స్త్రీకి ప్రమాదకరమైన లింగబేధమనే దృష్టితో తిరస్కరించుచున్నారు. తమ భర్తలకు లోబడియుండుట అంటే భార్యలు వారి భర్తలకు భయపడవలసినదని అనుకొనుచున్నారు. పురుషులు తమ భార్యలకు ప్రతిగా ఆయుధమువలే దీనిని ఉపయోగించుటకు ఈ బైబిల్ వచనమును వక్రీకరించకూడదు.

అసలు సమస్యయేమనగా, ప్రజలు బైబిల్ బోధించుచున్న క్రింది వాస్తవాలను గుర్తించుటలో విఫలమగుచున్నారు.

(1) భార్యలపై క్రైస్తవ భర్తలకు గల అధికారము, ఆయన కూడా క్రీస్తు యొక్క అధికారము క్రింద ఉన్నాడనే వాస్తవమును బట్టి ఆధునికరించబడింది. కాబట్టి ఆయన తన భార్యయెడల బైబిల్‌కు విరుద్ధమైన విధానములో వ్యవహరించరాదు.

(2) ఈ ఆజ్ఞలకు గొప్పవారని, తక్కువవారని తారతమ్యం లేదు కానీ ఇవి కేవలము

ఒక గృహములో మేలైన పాలన కొరకు ఏర్పాటు చేయబడినవి. పురుషుడు స్త్రీకి శిరస్సు అనగా ఆయన స్త్రీకంటే గొప్పవాడని అర్థము కాదు, కానీ అది వివాహములో పురుషుడు వహించవలసిన ఒక పాత్ర మాత్రమే. వివాహపు జీవితములో న్యాయకత్వము పురుషుని యందు స్థిరపరచబడవలెనని దేవుడు సూచించాడు.

(3) పురుషుని యొక్క న్యాయకత్వము భార్యభర్తలు ఇరువురు ఒకరికొకరు లోబడుటయనే అంశమందు కనుగొనబడింది. ఎఫెసీయులకు 5:22లో పౌలు భార్యలు తమ భర్తలకు లోబడవలసినవారై వున్నారు అని వ్రాయుటకు ముందు క్రైస్తవులందరు "ఒకరికొకరు లోబడవలసినవారైవున్నారని" ఆయన ఎఫెసీయులకు 5:21లో వ్రాశాడు. ఒక విధముగా చూస్తే పురుషుడు స్త్రీని నడిపిస్తూ ఆయన కూడ ఆమెకు లోబడవలెను.

(4) పురుషుని యొక్క న్యాయకత్వము పురుషుడు తనను వలే తన సొంత శరీరాన్ని ప్రేమించినట్లు తన భార్యను ప్రేమించవలెననే రెండు ఆవశ్యకతలతో జతచేయబడియున్నది. క్రీస్తు సంఘమును ప్రేమించినంతగా పురుషుడు తన భార్యను ప్రేమించవలసినవాడైయున్నాడు (ఎఫెసీయులకు 5:25, 28, 33). క్రీస్తు తన సంఘమును, అనగా తన వధువును ఎంతగా ప్రేమించెను?[4] ఆమె కొరకు చనిపోవునంతగా! సంఘమును తన వధువును ప్రేమించాడు, అదేవిధముగా భర్త తన కుటుంబాన్ని నడిపించవలసినవాడై వున్నాడు. ఆయన సంఘము కొరకై చనిపోయిన క్రీస్తు యొక్క మాదిరిని పాటించినవానివలె నడిపించవలెను.

ఆరీతిగా తన భార్యను ప్రేమించు భర్త ఎప్పుడును కావాలని తన భార్యను గాయపరచడు లేదా పోగొట్టుకొనడు. ఆమె కొరకు ఆయన సమస్తమును చేయును, చివరకు ఆమె కొరకు మరణము వరకు కూడా వెళ్ళును! ఆమె సంతోషముగా ఉండుటయే ఆయన యొక్క కోరిక. భర్త కనుక ఆ విధమైన వైఖరిని కలిగియుండనట్లయితే ఆయన యొక్క అధికారము లేదా, న్యాయకత్వమును బట్టి ఆమె ఎప్పుడును భయపడదు.

*పిల్లలు తమ తలిదండ్రులకు లోబడవలసినవారై వున్నారు.* పిల్లలు తమ తలిదండ్రులకు విధేయులైయుండవలెనని బైబిల్ బోధించుచున్నది (ఎఫెసీయులకు 6:1-3). కాబట్టి దేవునిపై మరియు దేవుని యొక్క వాక్యముపై తమ గృహమును లేదా కుటుంబాలను నిర్మించుకోవాలనుకున్న తలిదండ్రులు తమ పిల్లలను మంచి మార్గములో నడిపించుటకును, బోధించుటకును, క్రమశిక్షణలో పెట్టుటను తిరస్కరించు ఏ పద్ధతి లేదా నియమాన్నైనా సరే తప్పక తిరస్కరించవలెను. వారు తమకు లోబడవలెనని పిల్లలను తప్పక కోరవలెను.

**సంఘము యొక్క ప్రాముఖ్యతను గుర్తించుము**

దీనికి అధనముగా, నీవు నీ గృహాన్ని క్రీస్తుపై నిర్మించుకోవాలనుకుంటే మీ వివాహములో సంఘమనేది ప్రాముఖ్యమైన పాత్రవహించవలసియున్నది. ఎందుకనగా క్రీస్తును ఆయన సంఘమును విడదీయుటకు వీలులేదు.[5] ఒక్కడు క్రీస్తుకు భక్తుడనని చెప్పి సంఘమును నిర్లక్ష్యము చేస్తే తాను భక్తుడుగా పిలువబడుటకు యోగ్యుడు కాడు. మీ జీవితంలో సంఘముకున్న ప్రాముఖ్యత (1) మీరు సంఘము కొరకు గడుపు సమయము, (2) మరియు నీవు సంఘము కొరకు ఇచ్చు ధనము (3) మరియు సంఘము యొక్క వృద్ధికై నీ తలాంతులను ఉపయోగించుటలో కనిపిస్తుంది.

వివాహ బంధములోనున్న భార్యభర్తలు సంఘము మరియు దాని పనిలో ఉన్నంత

మాత్రాన వారు విడాకులు పొందకుందురని కాదు దాని అర్థం; కానీ అసలు భార్యభర్తలు ఎప్పుడు కూడా సంఘమునకు రానివారికంటే వీరు కాస్త ఎక్కువ భరించుతారు. పెండ్లికై సంఘమునకు హాజరగుట యొక్క ప్రభావము 1980లో ఒక సంచికలో చక్కగా వివరించ బడింది:

> సంఘములకు హాజరగుట వివాహము అస్థిరత తగ్గుటకు పరస్పర సంబంధం కలదు. సంవత్సరమునకు ఒక్క సారి మాత్రమే సంఘమునకు వచ్చు జంటల విడాకుల శాతం 34.5 ఉండగా, సంవత్సరంలో చాలా సార్లు సంఘమునకు హాజరగు జంటలలో ఇది 26.7 శాతం ఉంది. మరియు ప్రతినెల మరియు అంతకంటే ఎక్కువ హాజరైనవారిలో ఇది 18.1. దీనికి అధనముగా, తరచూ సంఘమునకు వచ్చు జంటలో సంవత్సరానికి ఒకసారి కంటే తక్కువ సంఘమునకు వచ్చు జంటలకంటే 2.6 రెట్లు సంపూర్ణమైన వివాహమును కలిగియుందురు.[6]

## గృహమును మతపరమైన పాఠశాలగా చేయుము

తరువాత, మీ గృహములో దేవుడు మహిమ పరచబడునట్లు మరియు బైబిల్ బోధించినట్లుగా జాగ్రత్తలు తీసుకొనుము. గృహమనేది సమాజంలో ప్రాథమిక వేద పాఠశాలగా లేదా సంస్థగా వుండవలసినదైయున్నది. గృహములో విశ్వాసమనేది గ్రహించబడాలి మరియు బోధించబడాలి. విశ్వాసమనగా ఏమిటో? తల్లిదండ్రులు తమ జీవితంలో గ్రహించియుండాలి. విశ్వాసములో భార్యభర్తలు ఒకరిని ఒకరు బలపరచుకోవాలని క్రైస్తవ గృహములలో బోధించబడినది. అప్పుడు వారిరువురు తమ విశ్వాసాన్ని తమ పిల్లలకు బోధిస్తారు. ఎలా? గృహములో తల్లిదండ్రులనుండి పిల్లలకు విశ్వాసాన్ని ప్రచురింపజేయుటకు గల స్థిరమైన ప్రక్రియ ద్వితీయోపదేశకాండము 6:6, 7లో వివరించబడింది:

> నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వారబంధములమీదను నీ గవునులమీదను వాటిని వ్రాయవలెను.

గృహములోని వారు ఈ ఆజ్ఞలను పాటించినట్లయితే నేడు గృహము ఎలా ఉండును? ఎలా ఉంటుందనగా, ఆ గృహములో కలిసి ఆరాధన మరియు ప్రార్థనలు చేయబడతాయి. బైబిల్ చదువుకొని బోధించబడుతుంది. దేవుని యొక్క వాక్యమును ఆధారము చేసుకొని నైతిక ప్రశ్నలు సమాధానములు చేయబడతాయి. తలిదండ్రులు యేసు యొక్క అడుగుజాడలలో నడుచుటకు ప్రయత్నిస్తూ “శ్రేష్ఠమైన ప్రతి ఈవియు సంపూర్ణమైన ప్రతి వరమునకు” (యాకోబు 1:17) దేవునికి ఘనతను మరియు మహిమను చెల్లిస్తారు. అటువంటి వాతావరణంలో పిల్లలు సహజంగానే తమ విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకుంటారు. అంతేగాక, అలాంటి గృహములో ప్రదర్శించబడిన విశ్వాసం, వారి పరిస్థితులు ఏమైనప్పటికి, వివాహమును బలపరిచి, జంటను కలిసికట్టుగా ఉండేలా చేయు జిగురుగా పనిచేయును.

**ఆత్మీయ లక్ష్యాలను సర్వోన్నతమైనవిగా చేసుకొనుము**

చివరిగా, ఆత్మీయ లక్ష్యాలు గృహము యొక్క గమ్యాన్ని నిర్ణయించాలి. మీరు వివాహమును చేసుకొనేటప్పుడు మీరు అనేకమైన లక్ష్యాలను కలిగియుంటారు. నీవు పరస్పర సంతృప్తికరమైన సంబంధాలను నిర్మించుకోవాలని అనుకోవచ్చు, నీవు మంచి విద్యను గడించి నీ కుటుంబానికి సరిపడ వృత్తిలోనికి ప్రవేశించాలని కోరుకొని యుండవచ్చు. ఈ విధమైన లక్ష్యాలలో తప్పేమి లేదు. కానీ తమ్మును తాము క్రీస్తుకు సమర్పించుకొనిన కుటుంబములోని సభ్యులు మరీ ఉన్నతమైన లక్ష్యాలను కలిగివుంటారు: ఆ పరలోకమునకు చేరుట![7] ఆత్మీయ పునాదిపై తమ కుటుంబమును నిర్మించుకున్న క్రైస్తవులు సాధ్యమైనంతవరకు అనేకులును పరలోకము చేరునట్లుగా తమ కుటుంబం సహకరించేలా కోరుకుంటారు. క్రీస్తు పరిచర్య చేస్తు పరలోకమునకు చేరుటయే మీ చిట్టచివరి కోరిక అయితే, మీరు మీ జీవితంలో ఏమి చేతురో అది ఆ కోరికను ప్రభావితము చేయును. మీరు ఒక బ్యాంకు ఉద్యోగి అగుటకు బదులు సువార్తికుడవ్వాలని నిర్ణయించుకొనవచ్చు. నీవు నివసించు ప్రదేశాన్ని అది ప్రభావితము చేయును. మీరు ఇంటి వద్ద వుండుటకంటే మీకు అప్పగించిన పరిచర్యలో వుండుటకు నిర్ణయించుకొనవచ్చును. వాస్తవానికి నీవు చేయు "ప్రతి నిర్ణయము కూడ నాకు – నా కుటుంబానికి తద్వార ఇతరులు పరలోకములో చేరడానికి ఏది మరింతమేలైనదిగా ఉండును?" అనే ప్రశ్నకు సమాధానముగా నుండును.

ఈ విధమైన పద్ధతి నా కుమార్తెను వివాహము చేసుకొనుటకు ఆ వివాహాన్ని ప్రయత్నించాలని మాకు ఒక లేఖ వ్రాసిన మా అల్లునియందు ఉదహరించబడింది. ఆయన వ్రాసిన లేఖలోని ఒక భాగము ఇలా ఉంది:

> పరలోకమునకు వెళ్ళుటకు సహకరించే అమ్మాయిని వెతుకుటలోని ప్రాముఖ్యతను గూర్చి మా తండ్రి ఎప్పుడును నాపై వత్తిడి తెచ్చేవాడు. అటువంటి అమ్మాయిని మీ కుమార్తె డీ అన్‌లో కనుగొన్నాను. నేను డీ అన్ చర్చించుకున్న కొన్ని విషయాలను గూర్చి మీకు చెప్పుకున్నందుకు క్షమించండి. మీరు అంగీకరిస్తే నేను ఆమెను పెండ్లాడాలను కుంటున్నాను. ఆమె కూడా అలాగే అనుకుంటుందని నాకు తెలుసు. అలా జరగాలని నేను ప్రార్థిస్తున్నాను ఎందుకంటే ఆమె లేకుండా నేను జీవించలేను.[8]

వాస్తవానికి ప్రతి క్రైస్తవుడు పరలోకము వెళ్ళునట్లు సహకరించే భాగస్వామి కొరకు చూడవలసిన వారైయున్నారు!

ఒక ఇంటి యొక్క పునాదిలో బైబిల్ ఉంచి నిర్మించుటలో కొంత సాంకేతిక విలువలు ఉండినప్పటికి, ఆ యింటిలో నివసించువారు దేవుని వాక్యమను ఆత్మీయ పునాదిపై తమ కుటుంబాన్ని నిర్మించుకొనుట మరీ ప్రాముఖ్యమైనది. మీరు కూడ వివాహము చేసుకొనేటప్పుడు దానినే లక్ష్యముగా చేసుకొనండి.

---

సూచనలు

[1]Michael Graczyk, "Foundation on God," *Abilene Reporter-News* (26 August 2005): Cl.
[2]కొన్ని సార్లు వేరు వేరు మతాలకు చెందినవారు వివాహము చేసుకొన్నప్పుడు వారికి పుట్టిన పిల్లలు భార్యవలె ఎవరిదో ఒకరి మతానికి లేదా సంఘానికి మాత్రమే నడిపించబడతారు. అలా జరిగినప్పుడు దేవుడు సంతోషించును; అయినప్పటికి పిల్లలు, తల్లిదండ్రుల మధ్య మతవిభేదాలు పరిణమిస్తాయి. [3]క్రైస్తవ ప్రేమతో ఒకనిని ప్రేమించుటకు, ఆత్మీయ ఫలాలు ఫలించుటకు

(గలతీయులకు 5:22, 23), మరియు క్రైస్తవ కృపలో ఎదుగుటకు (2 పేతురు 1:5–7) తీవ్రమైన ప్రయత్నము అవసరమైవున్నది (1 కొరింథీయులకు 13:4–7). [4]మార్కు 2:19లో యేసు సంఘమును వధువుగా వర్ణించాడు, మరియు పౌలు కూడా 2 కొరింథీయులకు 11:2లో అలాగే వర్ణించాడు. (ప్రకటన 21:2, 9; 22:17చూడు.) [5]ఉదాహరణకు, ఎఫెసీయులకు 1:22, 23 ప్రకారం సంఘమనేది క్రీస్తుయొక్క సంపూర్ణత. ఎఫెసీయులకు 5:23–31 క్రీస్తుకు మరియు ఆయన సంఘానికి మధ్యగల సంబంధమును వివరించుచున్నది. [6]Wesley Shrum, "Religion and Marital Instability: Change in the 1970s?" *Review of Religious Research* 21 (1980): 135-47. Additional information is given in Glenn T. Stanton, "The Role Faith Plays in Marriage and the Likelihood of Divorce," Citizen Link - Focus on Social Issues (http://www.citizenlink.org/FOSI/marriage/A000000901.cfm; Internet; accessed 31 October 2008). సంఘములో చురుకుగా పాల్గొని హాజరయ్యే "సువార్తికుల యొక్క విరాళాల సంఖ్య సమాన్య జంటలకంటే 35% తక్కువగా వుందని" స్టానన్ నమోదు చేస్తాడు. విడాకుల శాతము మధ్యగల ఈ తేడా మతస్తులకు మరియు మతేతురులకు మధ్య కాదు కానీ సంఘమునకు హాజరయ్యే వారికిని మరియు కాని వారికిని మధ్య మాత్రమే. తాజా నివేదికలు కూడా అదే విధమైన పరస్పర సంబంధాన్ని తెలియజేస్తున్నాయి. సామాజిక వేత బ్రాడ్ విల్‌కాక్స్ ఒక అధ్యాయానికి సహ రచయిత, ఈయన తరచూ సంఘానికి వెళ్ళేవారు చాలా తక్కువ విడాకులు పొందుతారు అని స్పష్టం చేశాడు: ఆయన యొక్క వివరణ ఇలా వుంది! "తరచూ సంఘానికి వెళ్లె సంవత్సరానికి ఒక్కటి లేదా రెండు సార్లు అసలు సంఘానికి వెళ్ళని వారికంటే 35 మరియు 50% మధ్య విడాకులు నమోదవటం నేను లెక్కించాను. మారుమనస్సు అనుభవము కలిగియున్నామని చెప్పుకొనేవారు లోకసంబంధుల కంటే ఎక్కువ విడాకులు తీసుకొన్న వారివలే ఉన్నారు అనేది వాస్తవము. కానీ దీనిని నీవు సంఘమునకు హాజరు అగుటయనే దృష్టిలో చూస్తే నీవు ఒక విభిన్న కథను చూసెదవు." (Stan Guthrie, "What Married Women Want," interview with Brad Wilcox [http://www.christianitytoday.com/ct/2006/october/53.122.html; Internet; accessed 24 October 2008]). The results of the study are available online: Steven L. Nock and W. Bradford Wilcox, "What's Love Got to Do with It? Equality, Equity, Commitment, and Women's Marital Quality" (http://www.virginia.edu/sociology/peopleofsociology/wilcoxpapers/Wilcox%20Nock%20marriage.pdf; Internet; accessed 24 October 2008). [7]2 తిమోతి 4:7, 8లో పేర్కొన్న "నీతి కిరీటమును" పొందుటకు క్రైస్తవులు కోరుకొంటున్నారు. [8]Ian Shepherd, Blacktown, New South Wales, Australia, personal letter to Coy and Sharlotte Roper, 2 July 1978.